# SWETCHA GORA EYE BANK

Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**vasavya@swetchagoraeyebank.org **Ph:**2472370, 9704020303

**Website:**www.swetchagoraeyebank.org

| *Founder President* | *President* | *Secretary* | *Executive Director* |
| --- | --- | --- | --- |
| **Chennupati Vidya ExMP** | **Dr B Keerthi** | **G Rashmi** | **Dr G SAMARAM** |


ప్రచురణార్థం

## స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలో రేపటి నుండి నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు

– విజయవాడ 23.8.2021

"నేత్రదానం మహోన్నత దానం. భారతదేశంలో 30లక్షలకి పైగా నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్నారు. చనిపోయిన వారి నేత్రదానంతో వీళ్ళ జీవితాలలో వెలుగు వస్తుంది. నేత్రదానానికి అందరూ ముందుకు రావాలి. నేత్రదానంపై అవగాహన కొరకు ఈ నెల 25నుండి వచ్చే నెల 8వరకు దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం, ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నేత్రదాన ప్రచార పక్షోత్సవాలని నిర్వహిస్తున్నారు. విజయవాడ నగరంలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఈ నెల 25నుండి 15రోజుల పాటు నేత్రదాన ప్రచార కార్యక్రమాలని నిర్వహిస్తుంది" అని స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥జి.సమరం వాసవ్య మహిళా మండలిలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఒక కోటి 60లక్షల మంది నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్నారన్నారు. వీళ్ళల్లో 30లక్షల మందికి చనిపోయిన వారి నుంచి సేకరించిన నల్లగుడ్డు మార్పిడితో చూపుని ప్రసాదించవచ్చన్నారు. ఏటా 80-90లక్షల మంది మరణిస్తున్నా కేవలం 25 నుంచి 30వేల మంది మాత్రమే మరణాంతరం తమ నేత్రాలను దానం చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నల్లగుడ్డు అంధత్వం ఉన్నవారు 3,37,000మంది ఉన్నారన్నారు. వీరిలో దాదాపు సగం మంది పిల్లలే ఉన్నారు. నేత్రదానం గురించి అపోహలు విడనాడి అందరూ నల్లగుడ్డు అంధత్వ నివారణలో భాగస్వాములు కావాలన్నారు. 25న జరిగే నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ప్రారంభ సభలో లయన్స్ డిస్ట్రిక్ట్ పూర్వ గవర్నర్ శ్రీ పుట్టగుంట సతీష్‌కుమార్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆంధ్రప్రదేశ్ శాఖ ఛైర్మన్ డా॥ఎ.శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. 25వ తేదీ ఉదయం 11గంటలకు నాస్తికకేంద్రం కాన్ఫరెన్స్ హాలులో ప్రారంభోత్సవ సభ జరుగుతుందని, అందరూ ఆహ్వానితులే అన్నారు. ఈ పక్షోత్సవాలలో భాగంగా హైస్కూల్, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు నేత్రదానంపై వ్యాసరచన, చిత్రలేఖనం, స్లోగన్, క్విజ్, పాటల పోటీలతో పాటు విజయవాడలోని వివిధ ప్రాంతాల్లో నేత్రదాన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు డా॥కీర్తి, కార్యదర్శి శ్రీమతి రశ్మి, మెడికల్ డైరెక్టర్ డా॥పి.దీక్ష కూడా పాల్గొన్నారు.